క్లుప్తంగా

సర్పంచ్ రూ.50 వేల విరాళం



చారకొండ: మండల కేంద్రంలో పోచమ్మ దేవాలయ నిర్మాణం కోసం సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. సోమవారం గ్రామంలో ఆలయ నిర్వాహకులకు నగదు అందజేశారు. అనంతరం గ్రామస్తులు సర్పంచ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పల్చ వెంకటయ్య, నాయకులు కృష్ణయ్య, కొండల్ గౌడ్, పర్వతాలు గౌడ్ ఉన్నారు.

నర్సరీల నిర్వహణపై శ్రద్ధ

చారకొండ: గ్రామాల్లో నర్సరీల నిర్వహణ, వాటి సంరక్షణపై నిర్వాహకులు శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ జయసుధ అన్నారు. మండలంలోని జూపల్లి, సారంబండ తండాలో సోమవారం నర్సరీలను, పల్లె ప్రకృతి వనం, క్రీడాప్రాంగణాలను ఆమె పరిశీలించారు. గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా అవసరం ఉన్న చోట మొక్కలు నాటాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం సారంబండతండాలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

పెంట్లవెల్లి: రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సురేష్ అన్నారు. సోమవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల కేంద్రంలో ఆటోడ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. రాంగ్ రూట్, నంబర్ ప్లేట్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ చంద్రయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ



తాడూరు: మండల కేంద్రంలోని బాలుర వసతిగృహాన్ని ఎంపీడీఓ గంగామోహన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారం రోజుల కిందట సందర్శించినప్పుడు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా భోజనాలు వడ్డించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. అయినా మార్పు రాకపోవడంతో ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యల ఎందుకు ఎక్కువగా చూపించారని ప్రశ్నించారు. దీనికి గల కారణాలను తెలియజేయాలని వసతిగృహ సిబ్బందిని ఆదేశించారు. హాజరు రిజిస్టర్‌లు, విద్యార్థుల సంఖ్య సక్రమంగా ఉండాలని సూచించారు.


ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తాడూరు: మండల కేంద్రంలోని కూచకుళ్ల సౌభాగ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గంగామోహన్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వెంకటేష్, రమేష్, పద్మాలయ, శారదలను శాలువాలతో సన్మానించారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేమన్నారు. కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ అధ్యక్షుడు వాస రాఘవేందర్, పోలశ్రీనివాసులు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని పెద్దకార్గాముల రోడ్డుపై ఏర్పాటు చేసిన మిషన్‌భగీరథ పైప్‌లైన్ నుంచి నీరు లీకేజీ అవుతున్నాయి. 20 రోజుల నుంచి రోడ్డుపై నీరు నిల్వ ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తిభావంతో మెలగాలి



కల్వకుర్తిరూరల్: ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి నాయకులు డా బాలస్వామి, మనోహర్ అన్నారు. సోమవారం మండలంలోని రఘుపతిపేటలో శ్రీకృష్ణ స్వామి విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, శివ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల పండగ



కల్వకుర్తి మండలం పంజుగులలో..



వెల్దండ మండలం బైరాపూర్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

కల్వకుర్తిరూరల్: మండలంలోని పంజుగులలో సోమవారం భక్తిశ్రద్ధలతో బోనాల పండగను నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలతో కోటమైసమ్మ, ఈదమ్మ, పోచమ్మ దేవాలయాలకు ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

వెల్దండ: మండలంలోని బైరాపూర్, కుప్పగండ్ల, కొట్ర తదితర గ్రామాల్లో బోనాల ఉత్సవాలలో భాగంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

బల్మూర్: మండల కేంద్రంలో పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.

బిల్లులు రావడం లేదని ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న వంట ఏజెన్సీ మహిళలు

లింగాల: ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని మండల కేంద్రంతో పాటు పలు పాఠశాలల వంట ఏజెన్సీ మహిళలు సోమవారం ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలో నిరసన తెలిపారు. బిల్లులు, వేతనాల గురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం దక్కడం లేదని ఆరోపించారు. ఏడు నెలల నుంచి బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలు, నిత్యావసర సరకులకు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇచ్చే వరకు వంటలు చేయమని వివరించారు. కాగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఏజెన్సీ మహిళలను ఒప్పించి వంటలు చేయించడంతో మూడు గంటల సమయంలో భోజనాలు చేసి విద్యార్థులకు వడ్డించారు. ఈ విషయంలో ఎంఈఓ చంద్రుడు మాట్లాడుతూ ఏజెన్సీలకు బిల్లులు, వేతనాలు పెండింగ్‌లో ఉన్నది వాస్తవమేనని, ఈ సమస్యను డీఈఓ దృష్టికి తీసుకవెళ్లినట్లు తెలిపారు. త్వరలో వేతనాలు, బిల్లులు విడుదల కానున్నాయని ఎంఈఓ పేర్కొన్నారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ: ప్రజావాణిని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రమీల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఒక్క దరఖాస్తు అందలేదు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

బేకరీని తరలించాలని ఫిర్యాదు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పాతబస్టాండ్‌లో ఉన్న బెంగళూరు బేకరి అక్కడి తరలించాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. బేకరీ నుంచి కంపు వాసన కారణంగా చుట్టు పక్కల దుకాణాదారులు దగ్గు, ఆస్తమా వంటి రోగాలకు గురవుతున్నారని వివరించారు.

వరుస దొంగతనాలపై భయాందోళన

బిజినేపల్లి: మండలంలోని పాలెంలో ఆదివారం రాత్రి రెండు వ్యాపార దుకాణాలలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మరో మూడు ఇళ్లలో దొంగతనానికి యత్నించారు. ఇదిలా ఉండగా మూడు రోజుల కిందట బిజినేపల్లి మండల కేంద్రంలోని మంగనూర్ రోడ్డు మార్గంలో రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. పాలెంలో జరిగిన దొంగతనంపై వ్యాపారులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలో వరుస దొంగతనాలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

ముమ్మరంగా మేరా దేశ్ మేరా మాటి



కల్వకుర్తిరూరల్: ఆజాదికా అమృతోత్సవంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు సోమవారం మేరా దేశ్ మేరా మాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంతోపాటు జైపూర్, కురుమిద్ద, సుద్దకల్, ముకురాల, రఘుపతిపేట గ్రామాలలో ఆలయాలలో పూజలు నిర్వహించి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు మాట్లాడుతూ ఢిల్లీలో నిర్మించబోయే అమరువీరుల స్మృతివనం కోసం దేశంలోని ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించి పంపిస్తామన్నారు. సేకరించిన మట్టిని కలశంలో నింపారు. కార్యక్రమంలో కార్యక్రమ జిల్లా కోఆర్డినేటర్ రాము, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గప్రసాద్, శేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నరేష్‌గౌడ్, విజయ్, శ్రీధర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

పెంట్లవెల్లి: కొల్లాపూర్‌లో ఈ నెల 16 తేదీ నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగసభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు అభిలాష్‌రావు కోరారు. సోమవారం జటప్రోల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

చెక్కుల పంపిణీ



పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్ గ్రామానికి చెందిన చంద్రమ్మకు రూ.38 వేలు, వెంకటయ్యకు రూ.16500లు సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం గ్రామంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జుల పరమేష్ బాధిత కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కురుమయ్య, రాములు, వెంకటస్వామి, ఈదన్న, రాముడు, రాజు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

కొల్లాపూర్: వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రమోని యాదగిరి మాదిగ, జిల్లా ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్‌మాదిగలు డిమాండ్ చేశారు. ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న సమావేశాల్లోనే బిల్లుకు ఆమోదించాలని కోరారు. ఈమేరకు సోమవారం కొల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరాన్ని యాదగిరి మాదిగ, శ్రీనివాస్‌మాదిగలు సందర్శించారు. వర్గీకరణ సాధించే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. దీక్షల్లో నాయకులు అగ్రస్వామి, పుట్టపాగ రాము, రాజమౌళి, రామకృష్ణ, బచ్చలకూర లక్ష్మణ్, కల్మూరి కురుమయ్య, మీసాల నాగరాజు, రమేష్ తదితరులున్నారు.

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదాం



అచ్చంపేట రూరల్: అందరి కృషితో అచ్చంపేటను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదామని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ కోరారు. సోమవారం పట్టణంలోని పలు వార్డులను ఆయన పరిశీలించారు. ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఆయా కాలనీల్లోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచింది. దీంతో ఆయన మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి పారిశుద్ధ్య పనులు చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

కల్వకుర్తిరూరల్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మార్కెట్ చైర్మన్, మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్ అన్నారు. సోమవారం వేపూర్ గ్రామానికి చెందిన భాస్కర్, బీమయ్య, ఖాజాజీతోపాటు పలువురు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ ఉన్నారు.

స్మృతివనం ఏర్పాటు చేయాలి

మన్ననూర్: నల్లమలలోని ప్రతాపరుద్రుని కోటపై ప్రజా యుద్ధనౌక గద్దర్ స్మృతి వనం ఏర్పాటు చేయాలని సంస్మరణ సభ క్యాంపెయిన్ సెవ్వ పాండు కోరారు. ఈ నెల 13న అచ్చంపేట పట్టణంలో నిర్వహించనున్న సంస్మరణ సభ ప్రచారంలో భాగంగా మన్ననూర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, రాంకోటి, దివాకర్, బాలస్వామి, వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు



కొల్లాపూర్: పాలమూరు ప్రాజెక్టు ప్రారంభం కోసం సీఎం కేసీఆర్ ఈనెల 16న కొల్లాపూర్‌కు విచ్చేయనున్న నేపథ్యంలో అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టుకు వెళ్లే దారిని చదును చేశారు. ఎల్లూరు నుంచి చెంచుగూడెం మీదుగా ప్రాజెక్టు వరకు 2 కి.మీ మేరకు బీటీ రహదారిని నిర్మిస్తున్నారు. సోమవారం పనులను ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆర్‌అండ్‌బీ ఈఎన్సీ రవీందర్‌రావు పరిశీలించారు. ఈదమ్మ గుడి సమీపంలో పార్కింగ్ ఏర్పాట్ల పనులకు శ్రీకారం చుట్టారు. బొంగరాల మిట్ట ప్రాంతంలో భూమి చదును పనులు చేపట్టారు. ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ మనోహర్‌లు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకం అయిన గోలి శ్రీనివాస్‌రెడ్డిని భారత రాష్ట్ర కమిటీ విద్యార్థి విభాగం ఉమ్మడి జిల్లా నాయకుడు ఆనంద్‌గౌడ్ సోమవారం హైదరాబాద్‌లో సన్మానించారు. కార్యక్రమంలో సాయి, గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు..

ఉప్పునుంతల: ఇటీవల బదిలీపై నూతనంగా వచ్చిన తహసీల్దార్ పాండునాయక్‌ను కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు కుమారస్వామి, శంకర్, మల్లయ్య, వేణుగోపాల్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

వెల్దండ: మండలంలోని కొట్రగేట్ వద్ద ఆదివారం అర్ధరాత్రి హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కొట్రతండాకు చెందిన ఇస్లావత్ లక్ష్మణ్‌కు గాయాలయ్యాయి. కర్ణాటకు చెందిన యాత్రికులు తుఫాన్ వాహనంలో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి దైవ దర్శానికి వెళ్తున్నారు. మార్గమధ్యలో కొట్రతండా వద్ద రోడ్డు దాటుతున్న లక్ష్మణ్‌నాయక్ తుఫాన్ వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో లక్ష్మణ్‌కు తలకు, కాళ్లకు గాయాలయ్యాయి. బాధితుడి సోదరుడు రంజిత్‌కుమార్ ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

సీడీపీఓ అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

అచ్చంపేట రూరల్: అంగన్‌వాడీ టీచర్లు సమ్మెలో పాల్గొనగా సోమవారం పలు సెంటర్లను సీడీపీఓ దమయంతి, సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది పరిశీలించారు. సెంటర్లకు వచ్చిన చిన్నారులకు మధ్యాహ్న భోజనం వండి వడ్డించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాజేంద్ర, విజయమణెమ్మ, రాధిక, కోనేరు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పరువళ్లు తొక్కిన దుందుభీ వాగు



ఉప్పునుంతల: మండలంలోని మొల్గర శివారులో దుందుభీ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఎగువ నుంచి వరద వస్తుంది. నీరంతా వాగు నుంచి డిండి ప్రాజెక్టులోకి చేరుతుంది.

ఘనంగా వనమహోత్సవం

చారకొండ: శ్రావణ మాసం పురస్కరించుకొని మండల కేంద్రంలో సోమవారం గ్రామస్తులు వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి, మహిళలు గంపలను అలంకరించుకొని వ్యవసాయ క్షేత్రాలకు తరలివెళ్లి వన భోజనాలు తయారు చేసి ఆరగించారు.

అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక సమ్మె



నాగర్‌కర్నూల్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ఆర్ శ్రీనివాసులు



అచ్చంపేటలో ..

జిల్లా వ్యాప్తంగా సోమవారం అంగన్‌వాడీ టీచర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. ఆయా మండల కేంద్రాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉద్యోగ భద్రతపాటు కనీసం వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అచ్చంపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు పలు పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు మద్దతు తెలిపారు. –సాక్షి, నెట్‌వర్క్

ఆశావర్కర్ల ముందస్తు అరెస్టు



కొల్లాపూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

కొల్లాపూర్: వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆశావర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. సోమవారం పట్టణంలో ఆశావర్కర్లు హైదరాబాద్ తరలివెళ్లేందుకు సిద్ధం అవుతుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాడితే అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యం అన్నారు. ఆశావర్కర్లకు వేతనాలు పెంచడంతో పాటు, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో చెన్నమ్మ, శ్రీదేవి, శివలీల, గౌరమ్మ, నిర్మల, జ్యోతి, వరలక్ష్మి ఉన్నారు.

చారకొండ: మండలంలోని ఆశావర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఆశ కార్యకర్తలు సత్యవతి, సువర్ణ, రాములమ్మ, సుజాత, విద్యారాణి తదితరులు ఉన్నారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఆశావర్కర్లు హైదరాబాద్‌లోని హెల్త్ కమిషనర్ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. కరోనా సమయంలో ప్రాణాలను అడ్డుపెట్టి పనిచేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు పద్మజ, నిర్మల, కుర్వమ్మ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

గడగడపకు కాంగ్రెస్



తెలకపల్లి: గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటికి రాజేశన్న కార్యక్రమంలో భాగంగా ప్రజా చైతన్య యాత్ర సోమవారం మండలంలోని పర్వతాపూర్, కమరెడ్డిపల్లి గ్రామాలలో కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు డా కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి పర్వతాపూర్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. మాజీ ఎంపీపీ బండపర్వతాలు, ప్రకాష్, జెడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, నాగరాజు, రాములు, రాజారెడ్డి, శ్రీనివాసులు, కురుమయ్య పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదింపుదాం

తెలకపల్లి: ప్రజావ్యతిరేక విధానాలను పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించుదామని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గద్దం విజయ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ పనులు పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవాలు ఎలా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడి చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో బండారు లక్ష్మణ్, నరేందర్, సింగోటి, మణ్ణెంకొండ, బాలస్వామి, శివకుమార్, మల్లేష్, శివ, పర్వతాలు, స్వామి పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష

కోడేరు: ముత్తిరెడ్డిపల్లి గ్రామాన్ని కోడేరు మండలంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్ష సోమవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఏదుల మండలం 15 కిలోమీటర్ల దూరం ఉందని దీంతో ఇబ్బందులు తలెత్తుతాయని వాపోయారు. గ్రామస్తుల సౌకర్యార్థం ముత్తిరెడ్డి పల్లి గ్రామాన్ని ఏదుల మండలంలో కలుపొద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సందీప్‌యాదవ్, మూర్తి, గణేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

నాగర్‌కర్నూల్‌రూరల్: లింగాల మండలం దారారం గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. దారారంతోపాటు అచ్చంపేట తాలుకాలో ఏజెన్సీ ప్రాంతాలలో, చెంచుపెంటలలో, లంబాడి తండాలలో భగీరథనీరు నోచుకోవడం లేదని వివరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదరిశ మారేడు శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, లక్ష్మి, రేణుక, అలివేల, ఈశ్వరమ్మ, సునిత, అనూష, వందన తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

ఉప్పునుంతల: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో రైతులకు అన్ని రకాల ఎరువుల బస్తాలు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ సీఈఓ రవీందర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఏపీ 840 బస్తాలు ఉన్నాయని ఒకటి రూ.1350లు, 20.20.0.13 కాంప్లెక్స్ ఎరువులు 1315 బస్తాలు అందుబాటులో ఉండగా ఒకటి రూ. 1200లకు విక్రయిస్తునట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 28.28.0 కాంప్లెక్స్ ఎరువులు 170 బస్తాలు ఒకటి రూ. 1500లు, పొటాష్ 460 బస్తాలు ఒకటి రూ. 1650, సూపర్‌ఫాస్పేట్ 160 బస్తాలు ఒకటి రూ. 500లకు విక్రయిస్తునట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటు వజ్రాయుధం



అమ్రాబాద్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మదన్‌మోహన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని కొండనాగుల ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తహసీల్దార్ సలీమోద్దిన్ ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడి రైతుల పక్షాన పోరాడుతాం



నిరసన దీక్షలో బీజేపీ నాయకులు

కొల్లాపూర్: మామిడి రైతుల పక్షాన పోరాటాలు కొనసాగిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మామిడి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 48 గంటల నిరసన దీక్ష చేపట్టారు. వివిధ గ్రామాల నుంచి బీజేపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు మాట్లాడుతూ కొల్లాపూర్‌లో వేలాది ఎకరాల్లో మామిడి పంట సాగవుతోందని ఇక్కడ మార్కెట్ ఏర్పాటు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. రైతులు మామిడిని అమ్ముకునేందుకు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా మార్కెట్ ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తాయన్నారు. మామిడి ప్రాసెసింగ్ సెంటర్‌ను కొల్లాపూర్‌లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మామిడి క్లస్టర్‌కు కేంద్రం నిధులు కేటాయిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం సద్వినయోగం చేసుకోవడం లేదన్నారు. నిరసన దీక్షలో నాయకులు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, రోజారమణి, కేతూరి నారాయణ, రామన్‌గౌడ్, భరత్‌చంద్ర, శశిరేఖయాదవ్, అన్వేష్, శ్రీధర్‌రెడ్డి, ప్రసాద్, సాయికృష్ణగౌడ్, పుల్లయ్య, పదిర భీమేష్, రాకేష్, కాశీపురం మహేష్ తదితరులున్నారు.

అసంపూర్తి ప్రాజెక్టుల ప్రారంభం సరికాదు

బిజినేపల్లి: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయకుండా సీఎం కేసీఆర్ ఈ నెల 16వ తేదీన నార్లాపూర్ వద్ద మోటార్లు ఆన్ చేసేందుకు రావడం సిగ్గుచేటని బీజేపీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దిలీపాచారి మాట్లాడుతూ వట్టెం రిజర్వాయర్ వల్ల కారుకొండ, బిజినేపల్లి మండల ప్రజలకు ఏమైనా లాభం ఉందా అని ప్రశ్నించారు. ప్రాజెక్టులో అధికార పార్టీ నాయకులు నల్లమట్టి ద్వారా రూ.100 కోట్ల వరకు అవినీతి పాల్పడ్డారని ఆరోపించారు. భూషయ్య, జాకీర్‌హుస్సేన్, తిరుపతిరెడ్డి, చంద్రకళ, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'ప్రాజెక్టులను అడ్డుకుంటే పుట్టగతులుండవ్'



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బాలరాజు

అచ్చంపేట రూరల్: ప్రాజెక్టులను అడ్డుకుంటే ప్రతిపక్షాలకు పుట్టగతులుండవని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రాజెక్టులను ఆపే ప్రసక్తే లేదన్నారు. 2014లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ ఆమోదం తెలిపారన్నారు. కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేయడంతోనే ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైందన్నారు. ఈనెల 16న సీఎం కేసీఆర్ నార్లాపూర్ రానున్నారని, ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన పబ్లిక్‌క్లబ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పబ్లిక్‌క్లబ్ అభివృద్ధి కోసం రూ. 25లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణ, తులసీరాం, నర్సయ్యయాదవ్, గోపాల్‌రెడ్డి, లోక్యానాయక్, అమీనొద్దిన్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని చెన్నారంలో గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన షెటర్లు, వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్య, చుక్కారెడ్డి, వెంకటయ్య, ఎంపీటీసీ ఆంజనేయులు, సర్పంచ్ రవిచంద్రారెడ్డి, మలేష్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.